క్లుప్తంగా

వైఎస్ జగన్‌ను కలసిన రమేష్‌రెడ్డి



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదల రమేష్‌రెడ్డి మంగళవారం ఇడుపులపాయలలో ఆ పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డిని కలిశారు. తాడిపత్రిలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాలని జగన్ సూచించినట్లు ఆయన తెలిపారు.

కూటమి పాలన అవినీతిమయం



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి

బుక్కరాయసముద్రం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అవినీతి మయమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ అధికారం కోసం బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసీల్దార్ శ్రీధర్‌మూర్తికి అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి. నారాయణస్వామి, మండల కార్యదర్శి రామక్రిష్ణ, మద్రిస్వామి, అరుణమ్మ, తిరుపతయ్య, సుంకన్న, శ్రీనివాస్, కర్ణ, హరిక్రిష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ భ్రమరాంబదేవి

గుంతకల్లుటౌన్: చట్ట వ్యతిరేకమైన లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అనంతపురం డీఎంహెచ్‌ఓ భ్రమరాంబదేవి హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో వార్డు మహిళా పోలీసులకు లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీసీ–పీఎన్‌డీటీ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ ప్రోత్సహించిన ఆస్పత్రి వైద్యులు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, డిప్యూటీ హెచ్‌ఓ త్యాగరాజు, గంగాధర్, పీపీ యూనిట్ వైద్యులు గంగాధర్, అరుణ, హరిత, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రేపు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమావేశం

శింగనమల: ఈ నెల 6న నిర్వహించే రైతు పోరాట కార్యక్రమం నిర్వహణపై గురువారం నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బుక్కరాయసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

సమస్యలు పరిష్కరించండి



మాట్లాడుతున్న ఎంపీపీ యోగేశ్వరి

శింగనమల: గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ యోగేశ్వరి సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ రైతులకు ఎరువులు సకాలంలో అందించాలని, గ్రామాల్లో జ్వరాలు రాకుండా వైద్య సిబ్బంది సేవలందించాలన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. కాగా ఎంపీటీసీలు, సర్పంచులు సమయానికి వచ్చినా, అధికారులు 12.30 గంటల వరకూ వస్తూనే ఉండడంతో, సమావేశం ఆలస్యంగా ప్రారంభమైంది. వైస్ ఎంపీపీ విజయ, ఇన్‌చార్జి ఎంపీడీఓ భాస్కర్, సర్పంచ్‌లు నాగమునెమ్మ, ఎంపీటీసీలు మురార్జీ, ఆలీ, మండల అధికారులు పాల్గొన్నారు.

మరపురాని నేత వైఎస్సార్

- వాడవాడలా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి
- సేవా కార్యక్రమాలు చేపట్టిన నాయకులు, అభిమానులు



పెద్దపప్పూరు: చీమలవాగుపల్లిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటరామిరెడ్డి



గుంతకల్లులో వైఎస్సార్ విగ్రహానికి నమస్కరిస్తున్న నైరుతిరెడ్డి, భవాని



శింగనమలలో నివాళులర్పిస్తున్న వీరాంజనేయులు, మండల కన్వీనర్, నాయకులు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడు, మరపురాని మహానేత అని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. వాడవాడలా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు నివాళులర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆస్పత్రుల్లో రోగులకు పాలు, బ్రెడ్డు అందజేయడంతోపాటు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

తాడిపత్రిటౌన్/పెద్దపప్పూరు/పెద్దవడుగూరు/యాడికి/శింగనమల/పుట్లూరు/గార్లదిన్నె/యల్లనూరు/బుక్కరాయసముద్రం: తాడిపత్రి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాలతో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కంచం రామ్మోహన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదల రమేష్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు ఫయాజ్‌భాషా, మాజీ సమన్వయకర్త వీఆర్ రామిరెడ్డి, వైఎస్ విజయమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో వైఎస్సార్ సర్కిల్‌లో ఉన్న వైఎస్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొనుదల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రిలో ఉన్న అన్ని వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాబర్ట్, ప్రసాద్, రఫీ, జెడ్పీటీసీ రమణమ్మ, జిలాన్, రియాజ్, పేరం అమర్‌నాథరెడ్డి, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, డీవీ కుమార్, నూర్, నందలపాడు బాషా, లక్ష్మీరంగయ్య, ఆయూబ్, హనుమంతరెడ్డి, షబ్బీర్, క్రిష్టారెడ్డి, అఫ్రోజ్, జెహ్రా, షాషా, షేర్‌ఖాన్, బాబు, ప్రసాద్, హరి, కేశవరెడ్డి, ముస్తాఫా, విశ్వనాథ్‌రెడ్డి, నాగభూషణం, కిట్టా, వేణుగోపాల్‌రెడ్డి, సుధీర్, రాజు, నాగూర్ షరీఫా, వసంతం మాహేశ్వరి, నరసింహారెడ్డి, రేవతి, సుబ్బారెడ్డి, గద్దం పరమేశ్వరెడ్డి, పల్లె నాగేశ్వరెడ్డి, మునిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అమర్, ప్రవీణ్, రాము, విజయ్‌కుమార్, శివ, కొన సాయిరెడ్డి, వరుణ్, వైఎస్ విజయమ్మ సేవా సమితి అధ్యక్షుడు సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

▸▸ పెద్దపప్పూరు మండలంలోని చీమలవాగుపల్లి, వరదాయపల్లి, చిన్నపప్పూరులో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి, శ్యామసుందర్ రెడ్డి, రంగేశ్వర్ రెడ్డి, సర్పంచు వెంకటరాముడు, తిరుపతయ్య, చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, యోగీశ్వర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, కొండారెడ్డి, అమర్‌నాథ రెడ్డి, కమలాకర్‌రెడ్డి, దర్మాపురం సర్పంచు రమేష్ నాయుడు, దబ్బర శ్రీనివాసులు, రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

▸▸ పెద్దవడుగూరు మండల కేంద్రంతోపాటు ఎ.తిమ్మాపురం, రావులుడికి తదితర గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు చితంబరరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, నాయకులు శేషారెడ్డి, భీమునిపల్లి రామచంద్రారెడ్డి, పాశం రంగస్వామియాదవ్, దిమ్మగుడి మోహన్‌రెడ్డి, వెంకటస్వామిగౌడ్, చింతలచెరువు భాస్కర్‌రెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డి, చిన్నవడుగూరు సర్పంచ్ వెంకటరమణారెడ్డి, రాజశేఖర్, చిట్టూరు నాగభూషణ, గుత్తి అనంతపురం సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి, రావులుడికి సర్పంచ్ రంగేశ్వరరెడ్డి, మిడుతూరు గోపీ, బ్రహ్మానందరెడ్డి, బాలచంద్రారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు జ్ఞానేశ్వర్, నాగభూషణ, కుళ్లాయి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

▸▸ యాడికి మండలవ్యాప్తంగా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెంకటరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, మండల కన్వీనర్, తూట్రాళ్లపల్లి సర్పంచు సంజీవరాయుడు, సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానంద రెడ్డి, దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్, జిల్లా బీసీ విభాగం కార్యదర్శి నాగేష్, నాయకులు శివకేశవరెడ్డి, రాగుల వెంకటరామి రెడ్డి, గుడిపాడు రాముడు, వెంకటరామిరెడ్డి , క్రిష్టారెడ్డి, బీసీ మల్లికార్జున, భాస్కర్‌రెడ్డి, కేశవ రెడ్డి, వెంగన్నపల్లి గుత్తి పంపిరెడ్డి, కోనా వెంకట శివారెడ్డి, పెద్ద శివారెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, యాడికి వార్డు సభ్యులు తిరుపతి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్/గుత్తి/పామిడి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ రారాజు అని మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి కొనియాడారు. మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతిని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెయిన్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల హృదయాల్లో వైఎస్సార్ గూడు కట్టుకున్నాడన్నారు. ఆ మహనీయుడి స్ఫూర్తితోనే పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జింకల రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాది లింగేశ్వరబాబు, పట్టణ అధ్యక్షుడు ఎండీ.ఖలీల్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు ఎస్వీఆర్ మోహన్, భీమలింగప్ప, మున్సిపల్ విభాగం జిల్లా అధ్యక్షుడు సుంకప్ప, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ అనుబంధ సంఘాల నియోజకవర్గ అధ్యక్షులు, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ రారాజు వైఎస్

▸▸ గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లలో మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బిందె వరలక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్‌కుమార్ యాదవ్, రాష్ట్ర నాయకుడు సీపీ రంగారెడ్డి, మాజీ సర్పంచు పీరా, జిల్లా కార్యదర్శులు గురుప్రసాద్‌యాదవ్, సుభాష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కోనా మురళీ ధర్‌రెడ్డి, నాయకులు జీపు రమణ, రాము, అనగానదొడ్డి రాజు, బ్రహ్మ కుమార్, రాజన్న,శ్రీరాములు, అశ్వ సురేష్, కటిక అన్వర్, నూర్ నాయక్, మర్తాడు దాదాపీర్, రామరంగారెడ్డి, ఓబుళయ్య, రమేష్‌రెడ్డి, బాషా , ఇబ్రహీం, కౌన్సిలర్లు వరదరాజులు, వాల్మీకి శివ, కేశ రమణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

▸▸ పామిడి మండల వ్యాప్తంగా దివంగ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెమ్మక చెన్నకేశవ రెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు నాగూరు ఈశ్వర్‌రెడ్డి, రమావత్ రామకృష్ణనాయక్, పార్టీ మండల నాయకులు, బొట్టు రామచంద్ర, అనుంపల్లి సూరి, చీమల నగేష్, రజాక్‌వలి, గౌస్, సల్లావుద్దీన్, పార్వతీశ్వర్‌రెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, శివారెడ్డి, శింగరప్ప, పుంజా నగేష్‌యాదవ్, సర్పంచ్ డీసీ ముత్యాల్ రెడ్డి, నక్కా ఓబులేసు, రాజు, శివ, రామాంజనేయులు, నరసింహ, నారాయణస్వామి, బయపరెడ్డి, దళితనేత సాకే ఓబులేసు, సూర్య నారాయణరెడ్డి, రమణ, షాషావలి, శివాయాదవ్, భాస్కర్‌రెడ్డి, గోపాల్, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

▸▸ శింగనమలలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైఎస్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలాలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ సమన్వయకర్త వీరాంజినేయులు, మండల కన్వీనర్ పూల ప్రసాద్, సింగిల్‌విండో మాజీ ప్రెసిడెంట్ అంజన్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, రాజు, గోపాలు, వెంకటనారాయణ, సురేష్, మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ వెంక్రటాముడు, శంకర్‌రెడ్డి, ఆనంద్, వెంకటప్ప, మసూదు, నాగరాజు, వీరాంజనేయులు, ఓబులపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే వెస్ట్ నరసాపురం, గుమ్మేపల్లి, కల్లుమడి, తరిమెల గ్రామాల్లో పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

▸▸ నార్పలలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్ సర్సన్ నాగరత్నమ్మ, పార్లమెంట్ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ ఖాదర్, ఎంపీపీ నాగేశ్వరావు, బీసీ సెల్ అధ్యక్షుడు పట్నం ఫణీంద్ర, సర్పంచ్ రామాంజినేయులు, ఉప సర్పంచ్ గవ్వల శ్రీరాములు, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ లోకనాథ్‌రెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

▸▸ పుట్లూరు మండలవ్యాప్తంగా మంగళవారం వైఎస్సార్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మండల కన్వీనర్ పి.మహేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శులు రమణాయాదవ్, విష్ణునారాయణ, నాయకులు నరసింహారెడ్డి, నాగేశ్వరరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, పెద్దోడు, రామకేశవ, శ్రీనివాసరెడ్డి, సుధాకర్, నీలకంఠ, విశ్వనాథరెడ్డి, రమేష్, సూర్యనారాయణరెడ్డి, నారాయణస్వామి, బాలరాజు, మద్దిలేటి, వెంకటరామిరెడ్డి, కందికాపుల సూరి, నాగిరెడ్డిపల్లి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

▸▸ గార్లదిన్నెతో పాటు కల్లూరు, తలగాచిపల్లి,తిమ్మంపేట,మర్తాడులో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్లారెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, ఎంపీపీ వెంకట నారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి, జంబులదిన్నె సొసైటీ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు పుల్లారెడ్డి, ఇంట లెక్చువల్ ఫోరం అధ్యక్షుడు అనిల్‌కుమార్ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడు ఓబిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గట్టు రామక్రిష్ణారెడ్డి, జంబులదిన్నె సొసైటీ మాజీ డైరెక్టర్ ఈశ్వరయ్య, ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

▸▸ యల్లనూరులో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, యల్లనూరు జెడ్పీటీసీ సభ్యుడు భోగతి విజయ ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి పద్మావతమ్మ, మండల కన్వీనరు శివశంకర్, సీనియర్ నాయకుడు భోగతి నారాయణరెడ్డి, మేడికుర్తి సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ తాయన్న, వెన్నపూసపల్లి హరిశ్చంద్రారెడ్డి, చింతకాయమంద వెంగముని రమణ, నాగరంగయ్య, పాతపల్లి ప్రభాకర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, పెద్దమల్లేపల్లి నాగేశ్వర రెడ్డి, యల్లనూరు జాఫర్, రమణ, మూర్తి, హాజీవలి, కిరణ్, నిట్టూరు రవి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

▸▸ బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసలమ్మ కట్ట వద్ద వైఎస్సార్ సర్కిల్‌లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా, నియోజక వర్గం, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



పుట్లూరు మండలం కడవకల్లులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు, కార్యకర్తలు



గార్లదిన్నెలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



యల్లనూరులో మాట్లాడుతున్న సీనియర్ నాయకుడు భోగతి నారాయణరెడ్డి



బీకేఎస్‌లో మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు



తాడిపత్రిలో వైఎస్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గుత్తిలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



చిన్నపప్పూరులో మహానేతకు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



పెద్దవడుగూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



యాడికిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేస్తున్న నాయకులు



తాడిపత్రిలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీఆర్ రామిరెడ్డి, నాయకులు



పామిడిలో వైఎస్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు



నార్పలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సంక్షిప్త సమాచారం

ప్రశాంత వాతావరణంలో పండుగ చేసుకోవాలి

గుంతకల్లుటౌన్: పట్టణంలో మిలాద్ ఉన్ నబీ పండుగను ప్రశాంతంగా జరిగేలా ప్రజలందరూ సహకరించాలని గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్ కోరారు. మంగళవారం సాయంత్రం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మతపెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగ సందర్భంగా నిర్వహించే భారీ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించరాదని సూచించారు. వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సీఐలు మనోహర్, మస్తాన్, ప్రవీణ్, ఎస్ఐలు కొండయ్య, రాఘవేంద్రప్ప, పీఎస్ఐ గాయత్రి, మతపెద్దలు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుపరచండి

సాక్షి ఎఫెక్ట్..

యాడికి: మండలంలో పారిశుధ్యం మెరుగుపరచాలని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సూచించారు. యాడికిలో పడకేసిన పారిశుధ్యం అంటూ సాక్షిలో కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన తాడిపత్రి ఎమ్మెల్యే మంగళవారం ఎంపీడీఓ సమావేశ భవనంలో తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ వీర్రాజు, మండలంలోని పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు, వీఆర్‌ఓలతో సమావేశమయ్యారు. మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా అపరిశుభ్రత కనిపించకూడదన్నారు. గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం

గుంతకల్లుటౌన్: మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనమవుతాయని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మై భారత్ స్టేట్ కోఆర్డినేటర్ బిసాతి భరత్, నిగమా ఫౌండేషన్ సహ వ్యవస్థాపకురాలు వసుంధర సూచించారు. 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో భాగంగా నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం శంకరానంద ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, కె.హెచ్.మైండ్‌కేర్ హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ గురుగు బాలాజీ, ఆ నలుగురు సేవాసమితి అధ్యక్షుడు మంజుల వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.


ఐజీ మున్సిపల్ స్కూల్‌లో వైద్యశిబిరం

గుంతకల్లుటౌన్: పట్టణంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ గుప్త పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పిల్లల ఎదుగుదలకు అవసరమైన మల్టీ విటమిన్స్ సిరప్‌లు, ఆరోగ్య సమస్యలున్న వారికి అవసరమైన మందులను ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సునీత, జ్యోతి, సభ్యులు రేణుశ్రీ, విజయ, హెచ్ఎం విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీ కొన్న బైక్–ఒకరికి గాయాలు

గుత్తి: మండలంలోని బాట సుంకులమ్మ దేవాలయం సమీపంలో 44వ జాతీయ రహదారిపై సోమవారం రాత్రి ప్రమాదం చోటు చేసుకుంది. గుత్తికి చెందిన శేషు పని మీద బైక్‌లో జలదుర్గం బయలుదేరాడు. మార్గమధ్యంలో బైక్ అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ను ఢీ కొంది. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఏపీటీఎఫ్ నార్పల కార్యవర్గం ఎన్నిక



నార్పల మండల అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న జిల్లా నేతలు

అనంతపురం ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నార్పల మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక ఉపాధ్యాయ భవనంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎ. హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా శివారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా సుధాకర్, గౌరవ సలహాదారుడిగా వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా సర్దార్ వలి, వెంకట రమణ వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్, నాయకులు నరసింహులు, వన్నప్ప, వేణుగోపాల్, ఎల్లప్ప, నాగభూషణ, రంగప్ప, నాగేంద్ర, ఉజ్జినప్ప, రాజు, కోదండరాం, శివయ్య, రవి తదితరులు అభినందించి సన్మానించారు.

హ్యూమన్ రైట్స్ కార్యాలయం ప్రారంభం

గుత్తి: పట్టణంలోని అనంతపురం రోడ్డులో మంగళవారం హ్యూమన్ రైట్స్ కార్యాలయం ప్రారంభమైంది. మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, హ్యూమన్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్ హెచ్ఎండీ ముజాహిద్ రిబ్బన్ కత్తిరించి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం రెడ్ ప్లస్ సంస్థ 10వ వార్షికోత్సవ సందర్భంగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 30 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో హైకోర్టు పీపీ దీపక్ దయానంద్, హ్యూమన్ రైట్స్ పట్టణ అధ్యక్షులు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

గుంతకల్లుటౌన్: మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని గుంతబావి వీధిలో మస్తాన్‌వలి యూత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మంగళవారం రాత్రి మతపెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం వందలాది మందికి భోజనం ఏర్పాటు చేశారు.

'సుంకం' జీఓ రద్దు చేయాలి

పెద్దవడుగూరు: విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న పత్తిపై 11 శాతం సుంకాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తూ కేంద్రం ఇచ్చిన జీఓను రద్దు చేయాలని సీపీఐ నాయకులు ఏపీ రైతు సంఘం నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద దిగుమతి సుంకం తగ్గింపునకు వ్యతిరేకంగా కరపత్రాలను విడుదల చేశారు. ఆ జీఓ వల్ల మన దేశ రైతులు నష్టపోతారన్నారు. పత్తికి రూ.10,075 గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, మండల కార్యదర్శి దస్తగిరి, ఈశ్వరరెడ్డి, రైతులు హనుమంతురెడ్డి, రంగయ్య, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

బూదేడులో పట్టపగలే చోరీ

గార్లదిన్నె: మండలంలోని బూదేడులో మంగళవారం పట్టపగలే ఓ ఇంట్లో చోరీ జరిగింది.పోలీసుల వివరాలు మేరకు.. గ్రామానికి చెందిన వెంకటనారాయణ, లక్ష్మీదేవి దంపతులు ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉన్నారన్నారు. వెంకటనారాయణ ఉదయం వ్యవసాయ కూలి పనులకు, లక్ష్మీదేవి అంగన్‌వాడీ పాఠశాల వద్దకు వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దుండగులు ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న రూ.55 వేలు నగదు చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

రెండు ఇసుక టిప్పర్ల పట్టివేత

శింగనమల: మండలంలోని వంకల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కౌలుట్లయ్య తెలిపారు.